సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ

బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులే అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్,అక్టోబర్1: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులమారం కైసర్‌నగర్, హెచ్ఏఎల్ కాలనీలకు చెందిన బుట్టి, సంపూర్ణల మెరుగైన వైద్యం కోసం సీఎంఆ ర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా.. సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చేతులమీదుగా బాధిత కుటుంబాలకు చెక్కు లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఆపదలో ఉన్న ప్రతిఒక్కరికి అండగా నిలిచేందుకు సీఎం నిధి నుంచి అత్యవసర సమయంలో వైద్య ఖర్చుల కోసం ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవా లని కోరారు. అనంతరం నియోజకవర్గానికి పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలను అందించారు. దీంతో సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

భవిష్యత్ తరాలకు ఆస్తులు కాదు ఆరోగ్యం ఇవ్వాలి

ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మాదాపూర్, అక్టోబర్ 1: మన భవిష్యత్ తరాలకు ఆస్తులు కాదు ఆరోగ్యం, ప్రశాంతత ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని కింది కుంట పార్క్‌లో భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ వారి ఆర్థిక సాయంతో సీఎస్ఆర్ ఫండ్స్ రూ.15.35లక్షలు, హైదర్‌న గర్ డివిజన్ పరిధిలోని జీవీ హైట్స్‌లో రూ.15.35లక్షల వ్యయంతో ఓపెన్ జిమ్‌తోపాటు పిల్లల కొరకు ఏర్పాటు చేసిన ఆటవిడుపు పరికరాలను మంగళవారం స్థానిక కార్పొ రేటర్లు నార్నె శ్రీనివాస్, మాధవరం రోజాదేవిలతో పాటు భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాంమోహన్‌రావు, భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ డైరెక్టర్ కమ ర్షియల్ ధనుతలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఓపెన్ జిమ్ ఏర్పాటుకు భాగ్యన గర్ గ్యాస్ లిమిటెడ్ ముందుకు రావడం అభినందించదగ్గ విషయమన్నారు. నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మహిళా వ్యవస్థాపకత పొందిన రాష్ట్రం తెలంగాణ: జయేశ్ రంజన్

నీతి ఆయోగ్ మహిళా వ్యవస్థాపకత పొందిన రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని ఐటీ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ అన్నారు. గచ్చిబౌలిలోని జయభేరి ఎన్‌క్లేవ్‌లోని ది క్లబ్ బోటానికాలో నిర్వహించిన రీజినల్ ఫైనల్స్ 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేసి ఈజీలైఫ్ మొబిలిటీ హిమ బిందు, మెడ్ టెక్ సీఈఓ, కోఫౌండర్ రమ్య, టీ హబ్ మహంకాళి శ్రీనివాసరావు, టైగ్లోబల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ వైస్ చైర్ మురళీ బుక్క పట్నం, టై అధ్యక్షుడు శ్రీనివాస్ చందుపట్లతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. నీతి అయోగ్‌తో మహిళా వ్యవస్థాపకత పొందిన రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని, ఈ వేదిక అనేక అవ కాశాలను అందిస్తుందన్నారు. పలు సంస్థలకు చెందిన ప్రతి నిధులు ఉన్నారు. – మాదాపూర్, అక్టోబర్ 1

అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఆభా కార్డును నమోదు చేసుకోవాలి

ఆభా కార్డును అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఎన్‌సీడీ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ రాకేష్ అన్నారు. శేరిలింగంపల్లి పీహెచ్‌సీ(శేరిలింగంపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) ని మంగళవారం ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ రాకేష్ సందర్శించి ఆశ వర్కర్లకు కమ్యూనికేబుల్ డిసీజ్‌తోపాటు ఆభా కార్డులో నమోదు ఏ విధంగా చేయాలో అవగాహన కల్పించారు. యూపీహెచ్‌సీ వైద్యాధికారులతో కలిసి మంగ ళవారం రివ్యూ నిర్వహించారు. ఇందులో మెడికల్ ఆఫీ సర్ అన్నపూర్ణ, ఎన్‌సీడీ కోఆర్డినేటర్ శ్రీలత, డీడీఎం సౌజన్య, సీహెచ్ఓ స్వామితోపాటు పీహెచ్ఎన్ శ్యామల ఉన్నారు. – మాదాపూర్, అక్టోబర్ 1

నోవాటెల్‌లో 3 నుంచి నవరాత్రి ఉత్సవ్

హైదరాబాద్‌లోని చైతన్యవంతమైన శక్తి, సుసంపన్న మైన సాంస్కృతిక సంప్రదాయాలతో నగరాన్ని ఆకట్టుకు నేలా ప్రిజమ్ నవరాత్రి ఉత్సవ్ ఉండనున్నదని ప్రిజమ్ క్లబ్ ఫౌండర్ ప్రణీత్‌గౌడ్ అన్నారు. మాదాపూర్‌లోని నోవాటెల్ లాన్‌లో ఈనెల 3నుంచి 12వ తేదీ వరకు జరగనున్న నవ రాత్రి ఉత్సవ్ కార్యక్రమానికి చెందిన పోస్టర్‌ను నోవాటె ల్‌లో ప్రిజమ్ క్లబ్ ఫౌండర్ ప్రణీత్‌గౌడ్ విచ్చేసి బిగ్‌బాస్ ఫేం సన్నీ, ఆల్వేస్ ఈవెంట్స్ వ్యవస్థాపకుడు సుమంత్, పునీత్ అగర్వాల్‌తో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఇందులో గార్బ సంగీతం, లైవ్ బ్యాండ్‌లు, లైవ్ డీజేలు, ధోల్ తడ్కా, ఫుడ్ కౌంటర్‌లో పసందైన వంటకాలు అందు బాటులో ఉండనున్నాయని ఫౌండర్ తెలిపారు. వివరాలకు 8143789528, 99480 89528 నంబర్లలో సంప్రదిం చాలన్నారు. – మాదాపూర్, అక్టోబర్ 1

ప్రజలు భయపడి ఆత్మహత్యలకు పాల్పడొద్దు

బోయిన్‌చెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహ

బోయిన్‌చెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహ యాదవ్

బాలానగర్, అక్టోబర్1: హైడ్రా ఓ ప్రైవేటు కంపెనీ.. ప్రజలు భయపడి ఆత్మహత్యలకు పాల్పడ వద్దు అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భరోసా కల్పించారు. మంగళవారం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట బోయిన్‌చెరువును స్థానిక కార్పొ రేటర్ ముద్దం నర్సింహయాదవ్, జీహెచ్ఎంసీ, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి అక్కడ జరు గుతున్న రిటైనింగ్‌వాల్ నిర్మాణ పనులు, వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులు, కోనేరు శుభ్రత పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోయిన్ చెరువు సుందరీకరణకు కోట్లాది నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టా మని తెలిపారు. బోయిన్‌చెరువు సమీపంలోని హరి జన బస్తీ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఏర్పడిందని స్పష్టం చేశారు. బోయిన్‌చెరువు స్థలం అంటే ఒక్క హరిజన బస్తీ మాత్రమే కాదని తిరుమల గిరి మండల పరిధిలోని జయలక్ష్మి గార్డెన్ కూడా ఉందని పేర్కొన్నారు. 50 ఏండ్ల కిందట ఏర్పడిన హరిజనబస్తీ మాత్రమే ఆక్రమణ జరిగిందని ఇరిగేషన్ అధికారులు ప్రకటించడం జయలక్ష్మి గార్డెన్ పేరు ఎత్త కపోవడం పట్ల అధికారుల తీరుపై పలు అనుమా నాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. జయలక్ష్మి గార్డెన్ 8 ఎకరాలు ఆక్రమణకు గురికాగా అధికారులు కేవలం మూడు ఎకరాలని బుకాయించడం సరికాద న్నారు. జయలక్ష్మి గార్డెన్ ఓ కాంగ్రెస్ నేతకు చెంది నది.. అందుకే ఇరిగేషన్ అధికారులు దాటవేసే ప్రయ త్నాలు చేయడం బాధాకరం అన్నారు. ఇరిగేషన్ అధి కారుల వ్యవహారం వలన నిరుపేదలు భయభ్రాంతు లకు గురవుతున్నారని, మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు స్థలంలో ఇండ్లు కట్టుకున్న వారెవరూ భయపడరాదని భరోసా కల్పించారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చీకొడుతారు..

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చీకొట్టే రోజులు దగ్గర పడ్డాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా వ్యతిరేక విదానాలు అవలంబి స్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బంగ్లాదేశ్‌లో ప్రభు త్వాన్ని పారదోలినట్లే ఇక్కడ కూడా ప్రభుత్వాన్ని పారదోలే రోజులు దగ్గర పడ్డాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగరంలో మురుగువాసన నివారణ కోసం రూ. 3,800 కోట్ల నిధులు కేటా యించి మురుగునీటి శుద్ధి కేంద్రాలు(ఎస్టీపీ) నిర్మాణం చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్ర మంలో ఈఈ గోవర్ధన్‌గౌడ్, బాలానగర్ తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఏఈ ఆశ, ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ నాయకులు నరేం దర్‌గౌడ్, కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్, మక్కాల సత్యనారాయణ, పోచయ్య, మట్టి శ్రీను, ఉదయ్ యాదవ్, చందు యాదవ్, బుర్రి యాద గిరి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి అభివృద్ధికి నిధులు కేటాయించండి

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని అన్ని డివి జన్ల అభివృద్ధికి కావాల్సిన నిధులు కేటాయించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలికి ఎమ్మెల్యే మాధ వరం కృష్ణారావు, కార్పొరేటర్లు ముద్దం నర్సింహయా దవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీశ్‌గౌడ్, మహే శ్వరీ, సబిహాబేగం, శిరీష బాబురావు, మాధవరం రోజాదేవి, మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్‌లతో కలిసి ఆయన వినతిపత్రం అంద జేశారు. ఆయన మాట్లాడుతూ.. కూకట్‌పల్లి వైజంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి జేఎన్‌టీయూ చౌరస్తా వద్ద ట్రాఫిక్ ఇబ్బందుల నియంత్రణకు సత్వ రమే అండర్ పాస్ నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. వసంతనగర్ నుంచి గోకుల్ ప్లాట్ మీదుగా హైటెక్‌సిటీ వెళ్లే దారిలో ఫ్లైఓవర్ నిర్మాణం, మూసా పేట ఆంజనేయనగర్ నుంచి కైత్లాపూర్ వరకు ఫ్లైఓవర్ బ్రిడ్జి, బాలానగర్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, ఫతే నగర్ ఫ్లైఓవర్ రెండోదశ పనులు వెంటనే చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులు చేపట్టడం కోసం కావాల్సిన నిధులు కేటాయించాలని వినతిప త్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. హస్మత్‌పేట బోయిన్ చెరువు కట్టపైన సీసీ రోడ్డు వేయాలని, దుబాయ్‌గేట్ నుంచి బోయిన్‌పల్లి మెయిన్ రోడ్డు ప్రియదర్శిని హోటల్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టి రోడ్డు వేయాలని, మల్లికార్జునకాలనీ రోడ్డు నం.3 నుంచి గౌరినగర్, లక్ష్మీనర్సింహకాలనీ మీదుగా సెయింట్ అంద్రూస్ స్కూలు(1.5 కిమీ దూరం) వరకు వరదనీటి డ్రెయిన్ పనులు చేపట్టడం కోసం నిధులు కేటాయించాలని కోరి నట్లు తెలిపారు.

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రం

మూసాపేట, అక్టోబర్1: మూసాపేట రేణుక ఎల్లమ్మ దేవాలయంలో జరిగే శరన్నవ రాత్రోత్సవాలకు డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్‌తో కలిసి ఆలయ చైర్మన్ సప్పిడి శ్రీనివా సరావు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నివాసంలో కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు.

బాచుపల్లి నారాయణ ప్రైవేట్ హాస్టల్ మహిళా కమిషన్ తనిఖీ

- మౌలిక సదుపాయాల కల్పనలో విఫలం..
- ఫీజులపై ఉన్న మక్కువ.. పిల్లలపై లేకపోవడంపై ఆగ్రహం

బాచుపల్లి నారాయణ విద్యా సంస్థల వసతి గృహాన్ని తనిఖీ చేస్తున్న మహిళా కమిషన్ చైర్మన్ శారద

దుండిగల్, అక్టోబర్1: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి నారాయణ ప్రైవేట్ విద్యాసంస్థల వసతిగృహాలను తెలం గాణ మహిళా కమిషన్ చైర్మన్ నార్లెళ్ల శారద మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేప ట్టారు. ఇటీవల మాదాపూర్‌లోని నారా యణ విద్యా సంస్థల ఉమెన్స్ వసతి గృహాల్లో ఫుడ్‌పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థకు గురికావడంతో దానిలో భాగంగా విద్యార్థుల నుంచి వస్తున్న ఫిర్యాదుల మేరకు తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు హాస్టల్‌లోని నిర్వహణతో పాటు వారికి కల్పించే సౌకర్యాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనికి తోడు కిచెన్‌లో వివిధ రకా లైన కూరగాయలు, సామగ్రి విచ్చలవిడిగా ఉండటంతోపాటు వంటసామగ్రి, ఇతర ఆహర పదార్థాలపై ఎలాంటి పరిశుభ్రత చర్యలు తీసుకోకపోవడం పట్ల నిర్వాహకు లపై మండిపడ్డారు. ఫీజులలో చూపే మక్కువ విద్యార్థులకు ఎందుకు వసతులు కల్పించడంలేదని ప్రశ్నించారు. చదువుల దృష్ట్యా విద్యార్థులను మానసికంగా భారం వేయరాదని సూచించారు. తాగే నీరు కలు షితంగా మారడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన మౌలిక వసతులు కల్పించ డంలో యాజమాన్యం తీవ్రంగా విఫలమైం దని మండిపడ్డారు. విద్యార్థినులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని, అయినా ఎలాంటి పట్టింపు లేకుండా వ్యవహరిస్తు న్నారన్నారు. దీనిపై త్వరలోనే పూర్తిస్థాయి విచారణ చేపడుతామని హెచ్చరించి, విద్యా ర్థులు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇలాంటి వాటిపై విద్యార్థుల తల్లిదండ్రులు పునరా లోచన చేయాలని కోరారు.

కొండాపూర్ దవాఖానను పరిశీలించిన పబ్లిక్ హెల్త్ డైరెక్టర్

కొండాపూర్ జిల్లా దవాఖానలో పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ రవీందర్ నాయక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో జనరల్ వార్డు, ఫార్మసీ, ల్యాబ్‌లు, ఇన్‌పేషంట్, అవుట్ పేషంట్ వార్డులతో పాటు చిల్డ్రన్ వార్డులను ఆయన పరిశీలించారు. దవా ఖానకు వస్తున్న ఫీవర్ కేసులను, రోగి అడ్మిషన్ల వివరా లను దవాఖాన సూపరింటెండెంట్, డాక్టర్ అనురాగిని రెడ్డి, ఆర్ఎంఓ చంద్రకృష్ణను అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో అందుమబాటులో ఉన్న మెడిసిన్స్, దవా ఖానకు కావాల్సిన ఎక్విప్‌మెంట్ వివరాలను తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో దవాఖానకు చెందిన స్టాఫ్, సిబ్బంది తదితరులు ఉన్నారు. – మాదాపూర్, అక్టోబర్ 1

తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

ఎంఎల్ఆర్ఐటీలో బతుకమ్మ సంబురాల్లో విద్యాసంస్థల కోశాధికారి మర్రి మమతారెడ్డి

కృష్ణవేణి టాలెంట్ స్కూలులో...

బతుకమ్మతో వడ్డేపల్లి యామిని

దుండిగల్/కుత్బుల్లాపూర్/బాలానగర్, అక్టోబర్1: సంస్కృతి, సంప్రదాయాలతో తెలంగాణకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవాలు మంగళవారం పలు విద్యాసంస్థల్లో విద్యార్థులు, అధ్యాపకులు ఎంగిలిపూల బతు కమ్మలతో ఘనంగా ప్రారంభించారు. విద్యార్థులు, అధ్యాప కులు నూతన వస్త్రాలను ధరించి, బతుకమ్మ ఆటా–పాటలతో సంతోషంగా జరుపుకున్నారు. దుండిగల్ ఎంఎల్ఆర్ఐటీ కళా శాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ఎంఎల్ఆర్ విద్యాసంస్థల కోశాధికారి మర్రి మమత రాజశేఖర్‌రెడ్డి, డైరె క్టర్ మర్రి శ్రేయారెడ్డి, చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కే.శ్రీనివాస్‌రావు, డీన్ డా.రాధికాదేవిలతో విద్యార్థులు వేడుకలను ప్రారంభించుకున్నారు. సుచిత్ర నారాయణ పాఠ శాలలో ప్రిన్సిపాల్ జె.హేమలత, ఏజీఎం పురుషోత్తం,కో–ఆ ర్డినేటర్ కిరణ్, అంబిక, దీప్తి, డీన్ సాయిప్రకాశ్, వైస్ ప్రిన్సి పాల్ ప్రతిభ,యశోదలతోపాటు విద్యార్థుల నేతృత్వంలో విద్యార్థులు బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. సూరారం నార్త్‌సిటీతో పాటు జీడిమెట్ల ప్రభుత్వ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

– బాలానగర్: కూకట్‌పల్లి డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సి పాల్ అలివేలు మంగమ్మ నేతృత్వంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. తీరొక్క రంగులతో తయారు చేసిన మొదటి ఐదు బతుకమ్మలకు ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రావణి, ఉత్తర పాల్గుణి, మంజుల, పద్మ, శ్రీలత, మాధురి, శారద, దీప్తి, వరలక్ష్మి, ఉషా రాణి, సౌజన్య, హిమబిందు, అమృత పాల్గొన్నారు.

– ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధి దుబాయ్‌గేట్ సమీపంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బతుకమ్మ ఘనంగా జరిగాయి. స్కూలు కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థినులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.

కూకట్‌పల్లి డిగ్రీ కళాశాలలో ..

సూరారం నార్త్‌సిటీ పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబురాల్లో విద్యార్థులు

జీడిమెట్ల విలేజ్ ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబురాల్లో విద్యార్థులు, అధ్యాపకులు

స్వచ్ఛ కార్మికులు ఆరోగ్య సంరక్షణ చేసుకోవాలి



వైద్య శిబిరంలో పాల్గొన్న స్వచ్ఛ కార్మికులు, ఎంటమాలజీ కార్మికులు అధికారులు

బాలానగర్, అక్టోబర్ 1 : స్వచ్ఛ కార్మికులు ఆరోగ్య సంరక్షణ చేసుకోవాల్సిన అవసరం ఉందని కూకట్ పల్లి డిప్యూటీ కమిషనర్ కృష్ణయ్య అన్నారు. మంగళ వారం బాలానగర్ డివిజన్ పరిదిలోని రాజుకాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛ కార్మికులు, ఎంటమాలజీ కార్మికులు విధిగా ఆరు నెలలకు ఒకసారి ఈఎస్ఐ ఆసుపత్రి వైద్య బృందంతో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డయాబెటిక్, బీపీ ఉన్నవారు క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. మందులు వాడటంలో విఫలం చెందితే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని సూచించారు. పోషకాహారం విషయంలో రాజీపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఏఎంసీ శ్రీకాంత్ రెడ్డి, డీసీ రమేశ్, ఎస్ఎస్ మనోహర్, వైద్యులు నిహారిక, సింబుల్,బిమాత్రిస్సా, దేవిక, ఇబ్రహీం, శ్వేత, ఎస్ఆర్పీలు, ఎస్ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో బతుకమ్మకు సర్వం సిద్ధం

బాలానగర్‌లో నిర్వహించే బతుకమ్మ వేడుకలకు సర్వం సిద్ధం చేసినట్లు స్థానిక కార్పొరే టర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బాలానగర్ దుర్గమాత ఆలయం ఎదు రుగా ఉన్న రోడ్డులో నిర్వహించే వేడుకల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలానగర్‌లో గత 18 ఏండ్లుగా (పూల పండుగ) బతుకమ్మ వేడు కలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం సాయంత్రం 5 గంటల నుంచి వేడుకలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ వేడుకలకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు హాజరు కానున్నారని తెలిపారు. – బాలానగర్, అక్టోబర్ 1

ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్సీ పూజలు

ఆంజనేయస్వామి ఆలయంలో యజ్ఞం చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్, అక్టోబర్ 1 : నర్సాపూర్ సమీపంలో సహకార మెట్ల ఆంజనేయ స్వామిని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి, విజయ్‌రాంరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును తన నివా సంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పలు సమస్యలపై వచ్చిన ఫిర్యాదులపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు.

వాలీబాల్ టోర్నమెంట్‌లో సత్తాచాటిన విద్యార్థులు

త్రివేణి స్కూల్ విద్యార్థులు వాలీబాల్ అండర్–14 విభాగంలో సత్తాచాటి మొదటి స్థానంలో నిలిచారు. 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మియాపూర్, మదీనా గూడ, బ్రాంచ్‌లకుకు చెందిన త్రివేణి స్కూల్ విద్యార్థులకు మంగళవారం చందాన గర్‌లోని పీజేఆర్ స్టేడియంలో వాలీబాల్ టోర్నమెంట్ అండర్–14 గేమ్స్‌లను నిర్వ హించారు. ఇందులో త్రివేణి స్కూల్ విద్యార్థులు అండర్–14లో ప్రథమ స్థానం గెలుచుకొని మెడల్స్, సర్టిఫికెట్లను అందుకున్నారు. అనంతరం చందానగర్ సీఐ పాలవెల్లి చేతులమీదుగా బహుమతులను అందజేశారు. విద్యార్థులను త్రివేణి స్కూల్స్ డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సీఆర్ఓ సాయి నర్సింహరావు, ప్రిన్సి పాల్ లక్ష్మీప్రసన్న, జగదీశ్‌బాబు, నాగరాజు, పీఈటీ వేణులు అభినందించారు. – మాదాపూర్, అక్టోబర్ 1

జీతాలివ్వాలని సాఫ్ట్‌వేర్ కంపెనీ ఎదుట నిరసన

మాదాపూర్, అక్టోబర్ 1: సాఫ్ట్ వేర్ కంపెనీ ఉద్యోగులకు వేత నాలు సరిగా ఇవ్వడం లేదని కంపెనీ వద్ద నిరసన చేశారు. మాదాపూర్‌లోని క్యాపిటల్ పార్క్ పిల్లర్ నెంబర్ 1766 వద్ద ఉన్న అనర్గ్య కమ్యూనికేషన్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ తమ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని పలువురు ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. కంపెనీ యాజమాన్యం తమకు న్యాయం చేయాలన్నారు. మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.

PUBLIC NOTICE

Public are hereby informed that my client ICICI HFL, having its regional office at Kukatpally are proposing to consider a finance in file No. 77936405127, to be advance to Smt. Nadimpally Nagamani, who acquired the same through Regd. Sale Deed No. 33602/2021, from Smt. Ramadurgam Nagamani, Rep. by her GPA Holder Sri Nadimpally Srinivasa Raju, with respect all that the Demolished House bearing No. 05-083 (PTIN No. 1150201864), on Part of Plot No. 332 (Old No. 423), admeasuring 142 Sq.yards in Sy.No. 107, situated at Suraram Colony of Suraram Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District. If any person/s has/have any objection for the loan to be advanced by my client are any matter of claims in the respect of the above said property, the same may be intimated to the undersigned in writing within 10 days from the date of the publication of this notice, failing which my client may consider the loan application in favour of Sri Nadimpally Anil Kumar, any objections there after shall not be entertained and shall be deemed to have been waived.

Sd/- M/S ARUN AND ASSOCIATES
Advocates
Room No. 6, 4th Floor,
Srinath Commercial Complex,
S.D. Road, Patny Center,
Secunderabad-03,
Phone: 8008059359.